తెలంగాణ

# ప్రజావారధి

ప్రతి అడుగు నిజం వైపు

www.telanganaprajavaradhi.com

తెలుగు దినపత్రిక





హైదరాబాద్ ఆదివారం 08 - 02 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 4


# ఒక్క అవకాశమివ్వండి..అభివృద్ధి చేసి చూపిస్తా


## 1వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పల్లెర్ల వెంకన్న



- వార్డులో ఇంటింటికి ముమ్మర ప్రచారం
- వెంకన్నను ఆదరించి అక్కున చేర్చుకుంటున్న ప్రజలు


**ప్రజావారధి/ మోత్కూరు**

మోత్కూరు మున్సిపాలిటీ 1వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పల్లెర్ల వెంకన్నకు జన నీరాజనం పడుతున్నారు. వెంకన్న ప్రజలతో మమేకమై ప్రచారం చేస్తుండటంతో తమ కుటుంబ సభ్యునిగా ఆదరిస్తున్నారు. యువత వెంట నడుస్తూ జేజేలు పలుకుతున్నారు. సామాజిక సేవకునిగా ప్రజల్లో



పేరుండటం, ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటం, వెంకన్న ఇస్తున్న హామీ, భరోసాతో గెలుపు ఖాయమని ప్రజలంటున్నారు. మీ కుటుంబ సభ్యునిగా ఆదరించి కౌన్సిలర్‌గా గెలిపిస్తే నిత్యం మీ మధ్యనే ఉండి సేవ చేస్తానని, అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం, వీధి లైట్లు, తాగునీటి కష్టాలు లేకుండా చూస్తానని హామీ ఇస్తున్నారు. కోతుల బాధ నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తానన్నారు. ఎమ్మెల్యే సామేల్, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి , స్థానిక నాయకుల సహకారంతో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దు తానన్నారు. ఒక వ్యక్తిగానే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, ఎందరికో సాయం చేశానని, కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నందున కౌన్సిలర్‌గా అవకాశమిస్తే ప్రజా సేవకుడిగా పని చేస్తానని చెప్పారు. చెయ్యి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.





ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
ఆదివారం



# ఒక్క అవకాశమివ్వండి..సేవకుడిగా పనిచేస్తా

## 1వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి చొల్లేటి నరేష్







**ప్రజావారధి/మోత్కూరు**

కౌన్సిలర్‌గా ఒక్క అవకాశమిస్తే మీ సేవకుడిగా అందుబాటులో ఉండి పని చేస్తానని 1వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి చొల్లేటి నరేష్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ 1వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఆయన వార్డులో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి చిన్నాపెద్దా తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముమ్మర ప్రచారం చేస్తున్నారు. మహిళలకు బొట్టు ఓట్లు అభ్యర్థిస్తుండటంతో విశేష ఆదరణ లభిస్తున్నది. ప్రజా సమస్యల పరిష్కారం..అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నారు. యువకుడిగా ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, ఒక్కసారి అవకాశమిస్తే సేవకుడిగా పనిచేస్తానన్నారు. వార్డుతో పాటు మున్సిపాలిటీ డెవలప్‌మెంట్ కోసం కౌన్సిల్‌లో ప్రశ్నించే వారిని ప్రజలు ఎన్నుకోవాలని, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిధులను వార్డు అభివృద్ధి, ప్రజా అవసరాల కోసం ఖర్చు చేసేలా పని చేస్తానని తెలిపారు. సీసీ రోడ్లు, మురికి కాల్వలు, ప్రజలకు తాగునీరు, వీధి లైట్ల ఏర్పాటు, కోతులు, కుక్కల బాధ నుంచి విముక్తి లాంటి సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీలో డెవలప్‌మెంట్ పనులు జరిగాయని, ఈ రెండేళ్ల కాలంలో ఎలాంటి పురోగతి లేదని, ప్రజలు కూడా అన్నీ గమనిస్తున్నారని తెలిపారు. కులమతాలకతీతంగా అందరినీ కలుపుకుని పని చేస్తానని భరోసా ఇస్తున్నారు. 1వ వార్డుపై తనకు పూర్తి అవగాహన ఉందని, ప్రజల స్థితిగతులన్నీ తెలుసునని, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలన్నీ వారికి అందేలా చూస్తానన్నారు. సమాజంపై అవగాహన ఉన్న, చదువుకున్న వారికి అవకాశమివ్వాలని, యువత కూడా ఆలోచన చేయాలని కోరారు. 1వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



# రెండేళ్లలో కాంగ్రెస్

# రైతు భరోసా, హామీలు ఎగ్గొట్టడం తప్ప చేసిందేమిటీ..?

## తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

- మోత్కూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ చేసిన అభివృద్దే
- మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

ప్రజావారధి/మోత్కూరు

రైతు భరోసా, రుణమాఫీ, ప్రజలకు ఇచ్చిన హామీలు ఎగ్గొట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఏం చేసిందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో పార్టీ అభ్యర్థులతో కలిసి మున్సిపల్ కేంద్రంలో భారీ ప్రచార ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన కెసిఆర్ ను సీఎం రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని, రేవంత్ రెడ్డి చేసిందేమీ లేక ప్రజలకు ఏం చెప్పుకోలేక తెలంగాణ జాతిపిత కేసీఆర్ ను తిడుతున్నారన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చి మొగోళ్ల నుంచి డబుల్ వసూలు చేస్తున్నాడన్నారు. స్థానిక ఎమ్మెల్యే టికెట్లు



అమ్ముకున్నారని ఆ పార్టీ కార్యకర్తలే ఆరోపిస్తున్నారని, ఎమ్మెల్యే బర్త్డే అయితే వ్యాపారం డబ్బులు అడుగుతున్నారని ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొడుకులు అల్లుడు నియోజకవర్గంలో కమిషన్లు, దోపిడీకి తెగబడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ తో కొట్లాడి గెలవలేక మా పార్టీ అభ్యర్థులను బెదిరిస్తున్నారని, దమ్ముంటే కొట్లాడి గెలవాలన్నారు. అవిశ్వాసంతో మా పార్టీ చైర్మన్ ను దించడం తప్ప ఈ రెండేళ్లలో ఏం చేశారని, తాను తెచ్చిన 20 కోట్లతోనే మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి పనులు చేశారని, తాను వేసిన శిలాఫలకాలను తొలగించి ఎమ్మెల్యే కొత్త శిలాఫలకాలు పెట్టి శంకుస్థాపన చేస్తున్నారని విమర్శించారు. పార్టీ



అభ్యర్థులను, బీఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ నాయకులు, పోలీసులు బెదిరించినా, దాడులు చేసిన చూస్తూ ఊరుకోమని, రెండేళ్ల తర్వాత వీపులు పగులుతాయని హెచ్చరించారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం 650 ఇండ్లను బ్లాక్లిస్టులో పెట్టిందని, దానిపై బీఆర్ఎస్ ఆందోళనలు చేయడంతో వాటిని బ్లాక్ లిస్ట్ నుంచి తొలగిస్తామంటున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయక, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోయారని, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు పనిచేసే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలను తొలగించడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో ఒక కొత్త పథకం కూడా ప్రారంభించలేదన్నారు. అంగడి బజారులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడితే ఆ కాంట్రాక్టు ఎమ్మెల్యే కొడుకు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందన్నారు. మోత్కూరు నుండి రాజన్నగూడెం వరకు రోడ్డు పనులు ఇంతవరకు పూర్తి కాకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనం అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని రామలింగేశ్వర దేవాలయం నుండి చెరువు కట్ట చౌరస్తా



పాత బస్టాండ్ ల మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మోత్కూరు మున్సిపల్ కోఆర్డినేటర్ డాక్టర్ నేవూరి ధర్మేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ర్యాలీలో మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్, సీపీఎం నాయకులు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొణతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్ రెడ్డి, మండల, మున్సిపల్ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, జంగ శ్రీను, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి రమేష్, మాటూరి బాలరాజు, బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, వనం శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
08 - 02 - 2026

# పంపకాల్లో తేడాలతోనే కేసీఆర్ ఫ్యామిలీలో కొట్లాటలు

## మంత్రి, మున్సిపల్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ సీతక్క

### మోత్కూరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

ప్రజావారధి/మోత్కూరు

పదేళ్లు కెసిఆర్ ఫ్యామిలీ తెలంగాణను దోపిడీ చేసిందని పంపకాల్లో తేడాలతోనే కేసీఆర్ ఫ్యామిలీలో కొట్లాటలు మొదలయ్యాయని మంత్రి, మున్సిపల్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ సీతక్క అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదాద్రి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తో కలిసి కాంగ్రెస్ అభ్యర్థులతో పట్టణంలో భారీ రాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఎన్ని ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నారని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలన్న లక్ష్యంతో



వారికి బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, ధాన్యం కొనుగోలు సెంటర్లు, మహిళా సంఘాలకు రూ.1200 కోట్ల వడ్డీ మాఫీ చేశామని, వడ్డీ లేని రుణాలు



ఇస్తున్నామన్నారు. గతంలో మహిళలకు ఇచ్చిన బతుకమ్మ చీరలు చేల కాడ కడితే.. సీఎం రేవంత్ రెడ్డి ఆడబిడ్డల గౌరవం నిలబెట్టేలా ఇందిరమ్మ చీరలు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని, రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3500, రాష్ట్రంలో 4.50 లక్షల ఇండ్లు మొదటి విడతలో ఇచ్చామని, మరో రెండు, మూడు విడతల్లో పేదలందరికి ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఉచిత కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల కరెంటు ఇస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే సామేల్ మోత్కూర్ మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేశారని, ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీ పైన కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, మున్సిపాలిటీల్లో కూడా కాంగ్రెస్ కు పట్టం కడితే అభివృద్ధి మరింత వేగంగా పరుగులు పెడుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదని, మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల హామీలు మాట్లాడుతూ మున్సిపాలిటీలో గుంతల మయంగా ఉన్న రోడ్డును సుందరంగా తీర్చిదిద్దామని మరో 15 కోట్ల నిధులు అభివృద్ధి పనులకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ చిన్న మంత్రి, పెద్ద మంత్రి పేరు చెప్పి ఇసుక దోచుకొని నియోజకవర్గాన్ని డ్యూటీ చేశాడని ఆరోపించారు. దోపిడీ చేసిన దొంగలు ఇయ్యాల నీతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ చరిత్రలో కనుమరుగవుతుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా నేను ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ సంధ్యారెడ్డి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, నాయకులు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహా రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
08 - 01 - 2026

# మోత్కూర్ మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ సమత, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మోత్కూర్ మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అవినీతికి తావు లేకుండా బీజేపీ పాలన కొనసాగుతుందని, బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తేనే మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందన్నారు. బీజేపీని గెలిపిస్తే మున్సిపాలిటీలో కోతుల సమస్యను నిర్మూలిస్తామని, బెల్టు షాపులను తొలగిస్తామని, పందులను, కుక్కలను అరికడతామని, ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేయిస్తామని, ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని, పారిశుద్ధ్యం లేకుండా చూస్తామని, మోత్కూరు పెద్ద చెరువు కబ్జా కాకుండా చూస్తామని, ప్రభుత్వ భూములు పరిరక్షిస్తామని, పోతాయగడ్డ ప్రాంతంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, జిల్లా నాయకులు కొణతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల ముమ్మర ప్రచారం

